# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం.4/2017

తేది. 07-04-2017

**డియర్ కామ్రేడ్స్,**

I. బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ వేతన సంఘము యొక్క ప్రాముఖ్యత, తేది. 28-02-2017 వ డి.ఒ.టి., బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్‌నకు ఒక ఉత్తరం వ్రాసిందని తెలిసింది. దాని సారాంశము గత మూడు సంవత్సరాల నుండి నష్టాలలోనున్న పి.ఎస్.యు.లకు వేతన సవరణ చేయాలనటము సరియైనదా అని అడిగింది. దానికి జవాబుగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ 14-03-2017 న డి.ఒ.టి.కి తన వాదనను వినిపించినది అని తెలిసింది. దానిలోని ముఖ్యాంశాలు.

1. పి.ఎస్.యు.లలో కార్మికులు సంతృప్తిగా పని చేయాలంటే వారి జీత భత్యాలు పెంచటము సరియైనది అని తెలిపినారు.

2. భారత దేశంలోని పి.ఎస్.యు.లలో 12.91 లక్షల ఉద్యోగులు (ఎగ్జిక్యూటీవ్స్, నాన్ ఎగ్జిక్యూటీవ్స్) లు ఉన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో 2 లక్షల ఉద్యోగులు పని చేస్తున్నారు. అంటే 16% అన్న మాట.

3. తేది. 01-10-2000 న బి.ఎస్.ఎన్.ఎల్. ఆవిర్భవించినది. గత 16 సం॥లలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని నిలబడింది. మరియు వినియోగదారులకు సేవలు అందిస్తున్నది.

4. పి.బి.టి. అంటే (ప్రాఫిట్ బిఫోర్ టాక్స్) ఏ ప్రభుత్వ కంపెనీలోనైనా వేతన సరవణ జరుగాలంటే గత మూడు సంవత్సరాలలో లాభ నష్టాల గూర్చి లోతుగా ఆలోచించాలి. మన బి.ఎస్.ఎన్.ఎల్. గత మూడు సంవత్సరాలలో "టర్న్ అరౌండ్" పరిస్థితిలో యున్నది. అంటే నష్టాలు 8234 కోట్ల నుండి 3880 కోట్లకు వచ్చినదని ఆపరేషనల్ ప్రాఫిట్ 672 కోట్ల (2014-15) నుండి రూ. 3856 (2015-16) కోట్లకు చేరింది. మొత్తం రెవెన్యూ 28645 (2014-15) కోట్ల నుండి 32,918 (2015-16) కోట్లకు చేరినదని తెలియజేశారు.

5. మార్కెట్‌లో బి.ఎస్.ఎన్.ఎల్. స్థానము 2015-16) 6 నుండి 4కు వచ్చింది. ప్రైవేట్ టిలికం కంపెనీలతో ఎంత పోటీ యున్న బి.ఎస్.ఎన్.ఎల్. ల్యాండ్, బ్రాడ్ బ్యాండ్, మొబైల్ సెక్టార్‌లలో తన ఉనికిని నిలబెట్టుకుందని తెలిపినారు.

6. దేశంలో తుఫాన్‌లు వచ్చిన, కొండ చరియలు విరిగిపడినప్పుడు కూడా బి.ఎస్.ఎన్.ఎల్. నెట్‌వర్క్ ఒక్కటే పనిచేసిందని తెలుపుట జరిగింది.

7. బి.ఎస్.ఎన్.ఎల్. సంస్థ పెన్షన్ కంట్రిబ్యూషన్ యాక్చువల్ పే పై కాకుండా మాగ్జిమమ్ పై చేస్తున్నారు. దాని వల్ల కంపెనీకి సంవత్సరానికి 400 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు.

8. బి.యస్.ఎన్.ఎల్. భారత దేశములో 10,000 కి.మీ. ఒ.ఎఫ్.సి. కేబుల్ వేసింది ప్రమాదగకరమైన ప్రదేశాలలో 650 బి.టి.ఎస్.లను ఏర్పాటు చేశారు. ఇంకా 1836 బి.టి.ఎస్.లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనయున్నది. ఎన్.ఇ. రీజన్‌లో 3218 కి.మీల కేబుల్ వేసామని, అగర్తాలలో 10 జి.బి.ఎస్. బ్యాండ్ విడ్త్ ఇంటర్‌నెట్‌ను 40 జి.బి.పి.ఎస్. లకు పెంచామని తెలియజేస్తూ 70 వేల గ్రామ పంచాయతీలకు ఒ.ఎఫ్.సి. కేబుల్‌వేసి ఇంటర్నెట్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా దీనిలో భాగంగా 26 వేల గ్రామ పంచాయతీలకు సౌకర్యం కల్పించామని తెలిపినారు. ఈ విధంగా అన్ని కోణాలలో బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఉద్యోగులు నిర్విరామంగా కృషి చేస్తూ కంపెనీని లాభాల బాటలోకి తేవడానికి తమ వంతు కృషి చేస్తున్నారు. మరియు తేది. 01-10-2000 తర్వాత 30 వేలకు పైగా కొత్త సిబ్బంది చేరినారు. వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపినారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా బి.ఎస్.ఎన్.ఎల్.కు తేది. 01-10-2000 న ప్రభుత్వం చేసిన వాగ్దానము ప్రకారము ఒక రూపాయి కూడా ఆర్థికంగా సహాయాన్ని అందివ్వలేదు. అయినా బి.ఎస్.ఎన్.ఎల్. తన కాళ్ళపై నిలబడి ప్రైవేటు కంపెనీలకు దీటుగా పనిచేస్తుందని తెలిపినారు. ఇది అందరి ఉద్యోగుల కృషి ఫలితమని చెప్పారు. కావున